Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్

23-12-2024

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:14

సంచిక:41

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# ఏటీఎఫ్‌పై జీఎస్టీకి నో!

## రాష్ట్రాలు సమ్మతించడం లేదన్న ఆర్థిక మంత్రి నిర్మల

## జీవిత బీమాపై పన్ను తగ్గింపు నిర్ణయం వాయిదా

జైసల్మేర్: విమానాల్లో వాడే ఇంధనం ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌ను (ఏటీఎఫ్) వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోకి తీసుకురావడానికి రాష్ట్రాలు అంగీకరించడం లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం తెలిపారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ముడి పెట్రోలియం డీజిల్ ఉత్పత్తుల్లో భాగమని భావిస్తున్నందున ఏటీఎఫ్‌ను వేరుగా చూడలేమని రాష్ట్రాలు అభిప్రాయపడ్డాయని ఆమె చెప్పారు. రుణ నిబంధనలను పాటించనందుకు రుణగ్రహీతల నుంచి బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు వసూలు చేసే జరిమానా ఛార్జీలపై జీఎస్టీ మినహాయించాలని కౌన్సిల్ తాజాగా నిర్ణయించింది. రూ.2,000 కంటే తక్కువ చెల్లింపులను ప్రాసెస్ చేసే పేమెంట్ అగ్రిగేటర్లు జీఎస్టీ మినహాయింపునకు అర్హులు. ఫిన్‌టెక్ సర్వీసెస్, పేమెంట్ గేట్‌వేలకు ఇది వర్తించదని మంత్రి స్పష్టం చేశారు. ఎగవేతకు ఆస్కారం ఉన్న వస్తువుల కోసం ట్రాక్ అండ్ ట్రేస్ మెకానిజంను అమలు చేసే ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించింది.

2లో

# వచ్చేనెల దావోస్‌కు రేవంత్

## ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సుకు హాజరు


## భారత్ నుంచి చంద్రబాబు సహా ముగ్గురు సీఎంలు

## నారా లోకేశ్‌తోపాటు పలు రాష్ట్రాల మంత్రులూ హాజరు



2లో





# నిర్లక్ష్యానికి సాక్ష్యాలివిగో!

## అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రానివ్వొద్దని ఆదేశిస్తూ

- సీఐ లేఖ.. అయినా పట్టించుకోని యాజమాన్యం
- మహిళ చనిపోయిందన్నా స్పందించని అర్జున్
- డీసీపీ వచ్చిన తర్వాత బయటకొచ్చారు
- సంధ్య థియేటర్ ఘటనపై ప్రజెంటేషన్ ఇచ్చిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

**పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సంద ర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట, మహిళ మృతిపై ఎవరి వాదనలు వారు చెబుతున్నారు. థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందిందని, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని, థియేటర్ నుంచి వెళ్లిపోవాలని స్వయంగా పోలీసు ఉన్నతాధికారులు వెళ్లి అల్లు అర్జున్‌కి చెప్పినా ఆయన అక్కడి నుంచి వెళ్లలేదని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారు. చివరికి పోలీసు ఉన్నతాధికారులే వెళ్లి ఆయ న్ను బయటకు తీసుకెళ్లాల్సి వచ్చిందన్నారు.**

హైదరాబాద్: అలాగే ఆయన వెళ్లిపోయేటప్పుడు కూడా కారు రూఫ్ నుంచి బయటకు వచ్చి చేతులు ఊపారని సీఎం వెల్లడించారు. కానీ, అల్లు అర్జున్ మాత్రం తనకు థియేటర్ వద్ద మహిళ చనిపోయిన

# కువైత్‌తో భారత్‌కు చారిత్రక సంబంధాలు

## కువైత్‌తో భారత్‌కు చారిత్రక సంబంధాలు

## 1961 వరకూ భారత కరెన్సీ చలామణి

## వివిధ రంగాల్లో 10 లక్షల మంది భారతీయులు

## కువైత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఇంటర్వ్యూ

## మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం



2లో

# ప్రతి 35 కిలోమీటర్లకు ఒకటి..

## హైవేలపై ట్రామాకేర్ సెంటర్లు ఏర్పాటు

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ



# భరోసా ఎగవేతపై బరిగీసి కొట్లాడాలె

- పెట్టుబడి సాయం మోసంపై ఎదిరించండి
- ఆంక్షలు, కోతల ఎత్తులను చిత్తుచేయండి
- సగం మంది రైతులకు ఎగనామం పెట్టే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీయండి
- ప్రతి ఎకరాకు పెట్టుబడి కోసం పట్టుబట్టండి
- కాంగ్రెస్ మోసపూరిత వైఖరిపై చర్చపెట్టాలి
- మేలోకపోతే గోస మాత్రమే మిగులుతది
- బహిరంగ లేఖలో రైతన్నలకు కేటీఆర్ పిలుపు

# మోదీ చర్యలతో ఈసీ సమగ్రతకు దెబ్బ

## ఎన్నికల నియమావళిలో మార్పులపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఆగ్రహం

## ప్రజాస్వామ్యంపై దాడిని అడ్డుకుంటామని స్పష్టీకరణ

న్యూఢిల్లీ: కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో మార్పులు తీసుకురావడాన్ని ఆయన తప్పుబట్టారు. ఎన్నికల నిర్వహణ నిబంధనలు%-%1961లోని రూల్ 93(2)(ఏ)ను ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు శుక్రవారం కేంద్ర న్యాయశాఖ సవరించడం తెలిసిందే. ఈ చర్య ఈసీ సమగ్రతను దెబ్బతీసేందుకు చేసిన కుట్రగా ఖర్గే అభివర్ణిస్తూ ఆదివారం 'ఎక్స్'లో పలు వ్యాఖ్యలు చేశారు.



2లో

# 'మత్తు'రహిత వేడుకలు



## టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పటిష్ట చర్యలు

## నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగంపై నిఘా

## మాదకద్రవ్యాల విక్రేతలు, సరఫరాదారులపై ఫోకస్

హైదరాబాద్: నూతన సంవత్సర (2025) వేడుకలు మాదకద్రవ్య రహితంగా జరిగేలా చూడటమే లక్ష్యంగా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీజీఏఎన్‌బీ) పటిష్ట చర్యలు ప్రారంభించింది. వేడుకల్లో మత్తుపదార్థాల వినియోగాన్ని కట్టడి చేసేందుకు టీజీఏఎన్‌బీ బృందాలు నిఘా పెంచాయి. తనిఖీలు ముమ్మరం చేయడంతోపాటు మత్తు పదార్థాలు విక్రయించే, సరఫరా చేసే వారిపై ఫోకస్ పెంచినట్టు అధికారులు తెలిపారు.

# వచ్చేనెల దావోస్‌కు రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ,: దాదాపు 100 మందికిపైగా సీఈవోలు హాజరుకానున్న ప్రపంచ ఆర్థిక వేదిక(వరల్డ్ ఎకనమిక్ ఫోరం) వార్షిక సదస్సుకు తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా భారత్ నుంచి కనీసం ముగ్గురు సీఎంలు హాజరుకానున్నారు. వచ్చే నెల 20 నుంచి దావోసలో ఐదు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, ఏపీ మంత్రి నారా లోకేశ్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, తమిళనాడు మంత్రి టీఆర్‌బీ రాజా, యూపీ మంత్రి సురేశ్ ఖన్నా తదితరులు పాల్గొననున్నారు. స్విస్ స్కై రిసార్ట్‌లో జరిగే ఈ సదస్సుకు పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది 'కొలాబరేషన్ ఫర్ ది ఇంటెలిజెంట్ ఏజ్' అనే ప్రధాన థీమ్‌తో సదస్సును నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 మంది దేశాధినేతలు, ప్రభుత్వాల ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. భారత్ నుంచి అదానీ, రిలయన్స్, టాటా, బిర్లా, భారతీ, మహీంద్రా, గోద్రెజ్, జిందాల్, బజాజ్, వేదాంత గ్రూపులు సహా పలు వాణిజ్య సమూహాల టాప్ ఎగ్జిక్యూటివ్‌లు, పౌర సమాజాల సభ్యులు కూడా హాజరుకానున్నారు. 'ఇండియాస్ ఎకనమిక్ బ్లూప్రింట్' సహా పలు సెషన్లలో భారత ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది.

# ప్రతి 35 కిలోమీటర్లకు ఒకటి..

రెంజల్ (బోధన్)/నిజామాబాద్ నాగారం: జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో మరణాలను నివారించేందుకు ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆదివారం ఆయన నిజామాబాద్ జిల్లా రెంజల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ రాష్ట్రంలో ఇంకా 300 వరకు హెల్త్ సబ్‌సెంటర్లు, 170 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో కేన్సర్ చికిత్స కేంద్రాలతో పాటు వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌లను త్వరలో ప్రారంభిస్తామన్నారు. 'నిజామాబాద్‌లోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో ఏం జరుగుతోందో నాకు తెలుసు. 60 శాతం మంది వైద్యులు విధులకు గైర్హాజరు అవుతున్నారు. నా వద్ద పూర్తి సమాచారం ఉంది'అని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్‌గా ప్రాక్టీస్ చేస్తే చర్య లు తప్పవని హెచ్చరించారు. వందరోజుల్లో మళ్లీ వస్తానని, అప్పటిలోగా మార్పు రాకుంటే కఠిన చర్యలు ఉంటాయ న్నారు. ఆదివారం ఆయన జీజీహెచ్‌ను సందర్శించారు. ఆస్పత్రిలో పైపులైన్ లీకేజీ, భవనాలపై పిచ్చిమొక్కలు పెరగడం, కిటికీల అద్దాలు పగిలిపోవడం, లిఫ్ట్‌లు చెడిపోవడం, ఎలు కలు తిరుగుతుండటాన్ని గమనించి సూపరింటెండెంట్ ప్రతి మారాజ్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జీజీహెచ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి అభివృద్ధి కోసం రూ. 7 కోట్లు మంజూరు చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమాలలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, రాకేశ్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు పాల్గొన్నారు.

# కువైత్‌తో భారత్‌కు చారిత్రక సంబంధాలు

గల్ఫ్ దేశం కువైత్‌తో భారతదేశానికి చారిత్రక సంబంధాలున్నాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఫైలకా ద్వీపంతో ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన వ్యాపార సంబంధాల గురించి చరిత్ర వివరిస్తోందని.. 1961 వరకు కూడా కువైత్‌లో భారత కరెన్సీ చట్టబద్ధంగా చలామణిలో ఉండేదని గుర్తుచేశారు. ఇది ఇరు దేశాల మధ్య సమైక్యతకు నిదర్శనం కాగా.. ఇప్పుడు కూడా కువైత్‌కు భారతదేశం సహజ వాణిజ్య భాగస్వామిగా ఉందన్నారు. ఇరుదేశాల మైత్రీబంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు సాంకేతికత మొదలు రక్షణ దాకా.. ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శనివారం కువైత్ చేరుకున్న ప్రధాని మోదీ, ఆదివారం కువైత్ రాజు, యువరాజుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కువైత్ వార్తా సంస్థ(కునా)కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు..

**భారతీయులే గొప్ప వనరులు**

కువైత్‌తోపాటు.. గల్ఫ్ సహకార దేశాల్లోనూ అభివృద్ధిలో 90 లక్షల మంది భారతీయులు పాలుపంచుకుంటున్నారు. ఒక్క కువైత్‌లోనే 10 లక్షల మందితో అతిపెద్ద భారతీయ కమ్యూనిటీ ఉంది. మౌలిక సదుపాయాల రంగంలో ప్రాజెక్టుల అమలులో వీరి పాత్ర కీలకం. కువైత్ ఇన్వెస్టమెంట్ అథారిటీ కూడా భారత్‌లో పెద్దఎత్తున (2023లో 10 బిలియన్ డాలర్లు) పెట్టుబడులకు ఆసక్తి చూపుతోంది. ఇప్పుడు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా చర్చలు జరిగాయి. భారత్ విజన్-2047 (అమృత్‌కాల్ మహోత్సవ్), న్యూ కువైత్-2035 దార్శనిక లక్ష్యాలను సాధించేందుకు ఇరుదేశాలు పరస్పర సహకారాన్ని అందించుకుంటాయి. భారతీయ వ్యాపారులు, ఇంజనీర్లు, నర్సులు.. ఇలా వివిధ రంగాల వారు కువైత్‌కు గొప్ప వనరులుగా ఉన్నారు. ఇప్పటికే భారత అవసరాల్లో 3న్న ఇంధనాన్ని కువైత్ సరఫరా చేస్తోంది.

# మోదీ చర్యలతో ఈసీ సమగ్రతకు దెబ్బ

'మోదీ ప్రభుత్వం ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో చేసిన మార్పులు ఈసీ సమగ్రతకు భంగం కలిగించే ప్రణాళిక బద్ధమైన కుట్రలో భాగమే. ఈసీని నిర్వీర్యం చేసేందుకు మోదీ గతంలో ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాల తర్వాత కూడా ఎన్నికల సమాచారాన్ని దాచిపెడుతున్నారు.ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపు, ఈవీఎంల్లో పారదర్శకత లోపించడం వంటి అవకతవకలపై కాంగ్రెస్ ఈసీకి లేఖలు రాసిన ప్రతీసారీ కించపరిచే ధోరణితో స్పందించింది. తీవ్రమైన ఫిర్యాదులను కనీసం స్వీకరించనూలేదు.

# నిర్లక్ష్యానికి సాక్ష్యాలివిగో!

(మొదటి పేజీ తరువాయి)





సంగతి ఎవరూ చెప్పలేదని మీడియా సమావేశంలో తెలిపారు. మహిళ మరణించిన విషయం మరుసటి రోజు ఉదయం 10 గంటలకు తనకు తెలిసిందన్నారు. తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని, వ్యక్తిత్వ హననం చేస్తున్నారనీ చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4న రాత్రి సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందనే దానిపై ఆదివారం వీడియోల తో సహా 'మినిట్ టు మినిట్' వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మీడియాకు చూపారు. ఆ రోజు రాత్రి 9 నుంచి 12 గంటల వరకు జరిగిన ఘటనలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పుష్ప-2 ప్రీమియర్ షో చూడడానికి అల్లు అర్జున్ థియేటర్‌కు రావద్దని పోలీసులు స్పష్టంగా చెప్పారన్నారు. ఆయన రాకకు అనుమతి ఇవ్వలేదని.. ఈ విషయాన్ని థియేటర్ యాజమాన్యం అర్జున్‌కు చెప్పారో, లేదో తమకు తెలియదని అన్నారు. తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకొని ముందుకెళ్తామని తెలిపారు.

**బౌన్సర్ల భరతం పడతాం**

ప్రస్తుతం సంధ్య థియేటర్ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎక్కువగా మాట్లాడలేనని సీపీ ఆనంద్ అన్నారు. అయితే వీఐపీలు, వీవీఐపీల వద్ద ఉండే బౌన్సర్లు, బౌన్సర్లను సరఫరా చేసే ఏజెన్సీలను హెచ్చరించారు. జనాన్ని అడ్డగోలుగా తోసేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. బౌన్సర్లను పెట్టుకున్న వారిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న పోలీసులను తోసినా, వారిపై చెయ్యి వేసినా వదిలిపెట్టబో మన్నారు. సంధ్య థియేటర్‌లో పోలీసులను బౌన్సర్లు తోసేసినట్లు వీడియో ఫుటేజీలు ఉన్నాయన్నారు.

**10 వేల కెమెరాల ఫుటేజీని పరిశీలించాం**

'సంధ్య థియేటర్ ఘటనపై అనేక రకాల వాదనలు వచ్చాయి. మా సోషల్ మీడియా బృందం శోధన చేసింది. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్, అసెంబ్లీలో జరిగిన చర్చపైనా మేం స్పందించాం. దాదాపు వారం రోజులుగా 10 వేల కెమెరాలు, చాలా మంది ప్రజలు తమ సెల్‌ఫోన్లలోనూ వీడియోలు తీశారు. అక్కడ ఉన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, మీడియా చానెళ్ల ద్వారా వచ్చిన బైట్స్‌ను పరిశీలించాం. అన్నింటినీ క్రోడీకరించి పది నిమిషాల వీడియోను రూపొందించాం' అని సీపీ వివరించారు. ఈ నెల 2న సాయంత్రం 5.35 గంటలకు సంధ్య థియేటర్ మేనేజర్ నాగరాజు ఏసీపీ కార్యాలయంలో దరఖాస్తు అందజేసి, ఆ తర్వాత ఎస్‌హెచ్‌వోకి ఇచ్చారు. 3న థియేటర్‌ను సందర్శించిన ఎస్‌హెచ్‌వో.. అల్లు అర్జున్, చిత్ర బృందం వస్తే జనం గుమిగూడే పరిస్థితి వస్తుందని భావించారు. చిత్ర బృందాన్ని రానివ్వొద్దని ఆదేశిస్తూ 4న థియేటర్ యాజమాన్యానికి లెటర్ ఇచ్చారు. ఆ పత్రాలను పీపీటీలో చూపించారు.

**ఆ రోజు జరిగింది ఇదీ..**

ఈ నెల 4న రాత్రి 9.15 గంటలకు అల్లు అర్జున్ మామ, కూతురు ఫార్చ్యూనర్ కారులో థియేటర్ లోపలికి వచ్చారు. (వీడియో చూపారు)ఆ తర్వాత అల్లు అర్జున్ కారు లోపలికి వచ్చేందుకు గేట్ తెరవడంతో జనం ఒక్కసారిగా లోపలికి వచ్చారు. దీంతో తొక్కిసలాట లాంటి పరిస్థితి నెలకొంది. (పోలీసులు వీడియో చూపారు)ఆ తర్వాత నల్లరంగు స్కార్పియో కారులో అల్లు అర్జున్ కొడుకు వచ్చాడు. (వీడియో ఉంది) రాత్రి 9.25 గంటల తర్వాత రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ థియేటర్ గేటు నుంచి లోపలికి వచ్చారు. (వీడియో ఉంది)

సుమారు రాత్రి 9.28 నుంచి 9.34 గంటల సమయంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని మెట్రో స్టేషన్, సంధ్య థియేటర్ వరకు కార్ సన్‌రూఫ్ నుంచి బయటకు వ చ్చిన అల్లు అర్జున్ అక్కడి ప్రజలకు చేతులు ఊపుతూ, అభివాదం చేస్తూ ర్యాలీగా వచ్చారు. జన సమూహం సంధ్య థియేటర్ వైపు కదిలింది. (వీడియో చూపారు)

9.35 సమయంలో దాదాపు ప్రైవేట్ సెక్యూరిటీ (బౌన్సర్లు) 40-50 మంది థియేటర్ మెయిన్ గేట్ లోపలికి ప్రవేశించారు. (వీడియో ఉంది)

9.35-9.40 మధ్య లోయర్ బాల్కనీకి వెళ్లే గ్రిల్ గేట్ మార్గంలో జనం పెరగడంతో గేట్ విరిగి తొక్కిసలాటకు దారి తీసింది. (వీడియో ఉంది)

9.40 సమయంలో అర్జున్ బౌన్సర్లు అప్పర్ బాల్కనీకి వెళ్లే మార్గాన్ని అధీనంలోకి తీసుకొని ఆయ న్ని పైకి తీసుకెళ్లారు. (వీడియో ఉంది)

పెద్దఎత్తున ప్రేక్షకులు రావడంతో లోయర్ బాల్కనీ నిండిపోయింది. ఆ సమయంలో అదే ప్రాంతం లో ఉన్న రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ స్పృహ కోల్పోయారు. (అక్కడి వీడియో చూపలేదు). అల్లు అర్జున్ అప్పర్ బాల్కనీకి చేరడంతో అతన్ని చూసేందుకు కొందరు లోయర్ బాల్కనీ నుంచి పైకి ఎక్కేందుకు ప్రయత్నించారు. (వీడియో చూపారు)

సుమారు 9.45-9.50 మధ్య అపస్మారక స్థితికి చేరిన రేవతి, శ్రీతేజలను గుర్తించిన పోలీసులు, జనం.. థియేటర్ బయటకు తీసుకొచ్చారు.

# భరోసా ఎగవేతపై బరిగీసి కొట్లాడాలె

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్: రైతు భరోసా ఎగవేతకు సిద్ధమైన కాంగ్రెస్ సర్కార్ మోసాన్ని ఎండగట్టాలని రైతులకు బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆంక్షలు, కోతల పేరుతో రైతుభరోసాకు ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ సర్కార్ వేస్తున్న ఎత్తులను చిత్తుచేయాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని ప్రగల్భాలు పలికి అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి ఒక్క పంటకూ ఇస్తలేదని నిప్పులు చెరిగారు. రైతు ప్రయోజనాలకు ఘోరీ కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిపై ఊరూరా చర్చపెట్టాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన తెలంగాణ రైతాంగానికి బహిరంగలేఖ రాశారు. అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా విషయంలో స్పష్టత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అసలు సంగతిని అతితెలివిగా పక్కదారి పట్టించారని విమర్శించారు. రైతులు అప్రమత్తంగా ఉండి గ్రామ గ్రామాన కాంగ్రెస్ సర్కార్ వైఖరిని ఎండగట్టాలని కోరారు.

'శాసనసభలో రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎటూ తేల్చలేదు. పైగా సంబంధంలేని అంశాలను చర్చకు తెచ్చి అతి తెలివితో పకదారి పట్టించాడు. బాగా అలవాటైన అటెన్షన్ డైవర్షన్ జిమ్మిక్కులు ప్రదర్శించాడు! కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి చూస్తే కోతలు, కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమవుతున్నది. తిండిపెట్టే రైతుకు తొండి చేసి పైసలు ఎగ్గొట్టే పన్నాగం ప్రారంభమైంది! విధివిధానాలు, మార్గదర్శకాలు ఏమీ సభలో చెప్పకుండా సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తం అని ఒక్క మాట చెప్పి తప్పించుకున్నారు' అని కేటీఆర్ పేర్కొన్నారు.

**రైతన్న ప్రయోజనాలకు ఘోరీ**

'రైతుబంధుకు బొందపెట్టి పనికిమాలిన షరతులు విధించి అరకొరగా రైతుభరోసా అమలు చేసి మిమ్ముల్ని నిండాముంచే పెద్ద దోఖా జరగబోతున్నది. అప్రమత్తంగా ఉండాల్సిన సమయమిది. మోసపోకుండా జాగ్రత్తగా ఉండాల్సిన సందర్భమిది. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటడం కోసం మాయోపాయాలు చేసి పెట్టుబడి సాయానికి పూర్తిగా ఘోరీ కట్టే ఘోరాలు చేయబోతున్నరు. వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది ! ఇప్పుడు మేలోకపోతే భరోసా ఉండదు.. గోస మాత్రమే మిగులుతది. ఉమ్మడి రాష్ట్రంలో సాగుసంక్షోభంలో మునిగి వెన్ను విరిగిన తెలంగాణ అన్నదాతను ఆదుకోడానికి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయంలో విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టింది. ఆగమైన ఎవుసం బాగుపడ్డది. రైతుకు పెట్టుబడి సాయం అందించేందుకు కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం వ్యవసాయాన్ని పండుగలా మార్చడంలో కీలక పాత్ర పోషించింది. రైతు ఎవరి ముందూ పెట్టుబడి కోసం చేయిచాచే దుస్థితి లేకుండా వానకాలం, యాసంగి రెండు పంటలకు అవసరమైన పైసలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో పడే అపురూపమైన ఆలోచన ఆచరణే రైతుబంధు'అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు.

**హక్కుగా దక్కాల్సినదాన్ని వదులుకోవద్దు**

'కుప్పకూలిన వ్యవసాయాన్ని నిలబెట్టాలన్న సంకల్పంతో ప్రతి రైతుకూ పెట్టుబడి పైసలు ఇవ్వాలని నిర్ణయించిం. మొత్తం 11 సీజన్లలో రూ. 73 వేల కోట్లను కర్షకుల ఖాతాల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం జమ చేసింది. అవినీతికి, లీకేజీలకు తావులేని అతిపెద్ద నగదు బదిలీ పథకం రైతుబంధు. దీన్ని యావత్ ప్రపంచం మెచ్చింది. దేశంలో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నయి. మరో రూ.28 వేల కోట్లు రుణమాఫీ కింద నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్లలో పడ్డయి.

# ఏటీఎఫ్‌పై జీఎస్టీకి నో!

బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపునకు సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి వివరించారు. ఈ అంశంపై సమగ్ర అధ్యయనం కోసం మంత్రుల బృందానికి మరింత సమయం అవసరమని, పన్నుల హేతుబద్ధీకరణపై జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాన్ని కూడా వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు. దీనిపై బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ నుంచి సూచనల కోసం ఎదురుచూస్తున్నామని మంత్రి చెప్పారు. టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలకు చెల్లించే బీమా ప్రీమియంలను, అలాగే ఆరోగ్య బీమా కవర్ కోసం సీనియర్ సిటిజన్లు చెల్లించే ప్రీమియంను జీఎస్టీ నుంచి మినహాయించాలని మంత్రుల బృందం సిఫార్సు చేసింది. రూ.5 లక్షల వరకు కవరేజీతో ఆరోగ్య బీమా కోసం సీనియర్ సిటిజన్లు కాకుండా ఇతర వ్యక్తులు చెల్లించే ప్రీమియంపై జీఎస్టీ మినహాయించాలని బృందం సూచించింది. పాత ఈవీలపై పన్ను.. పాత ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) ఒక వ్యక్తి మరో వ్యక్తికి విక్రయిస్తే ఎటువంటి జీఎస్టీ ఉండదు. అయితే కంపెనీ లేదా పాత కార్ల అమ్మకాల్లో ఉన్న నమోదిత విక్రేత ఈవీ/పెట్రోల్/డీజిల్ కారును విక్రయిస్తే మార్జిన్ విలువపై 18 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుందని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. బలవర్ధకమైన (ఫోర్టిఫైడ్) బియ్యంపై 18 శాతంగా ఉన్న జీఎస్టీ రేటు 5 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి చెప్పారు.అయితే జన్యు చికిత్సను జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయిస్తున్నట్టు వివరించారు. పాప్‌కార్న్‌పై పన్ను రేటు మారలేదని జీఎస్టీ కౌన్సిల్ వివరణ ఇచ్చింది. 50 శాతం పైగా ఫ్లైయాష్ కలిగి ఉన్న ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఏసీసీ) బ్లాక్స్‌పై జీఎస్టీ 18 నుంచి 12 శాతానికి కుదిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది.

# 'మత్తు'రహిత వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక పోలీస్, ఎక్సైజ్, టీజీఏఎన్‌బీ అధికారుల సోదాలు ముమ్మరం కావడంతో డ్రగ్స్, గంజాయి ముఠాలు కొత్త ఎత్తులు వేస్తున్నాయి. అధికారులకు పట్టుబడకుండా వాహనాల్లోని రహస్య ప్రదేశాల్లో దాచి డ్రగ్స్, గంజాయి రవాణా చేస్తున్నాయి. ట్రాక్టర్లు, బస్సుల్లో, సీఎన్జీ వాహనాల్లోని సిలిండర్లలో, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ అనిపించేలా ఉండే డబ్బాలలో..ఇలా రకరకాల పద్ధతులలో పోలీసుల కన్నుగప్పి రవాణా చేస్తున్న మాదక ద్రవ్యాలను పోలీసులు గతంలో స్వాధీనం చేసుకున్నారు. నిరుద్యోగులైన యువతుల్ని కూడా డ్రగ్స్ రవాణా కోసం మాఫియా వినియోగిస్తోంది. ఇలాంటి ముఠాలపై పటిష్టమైన నిఘా వేయడంతో పాటు ఇన్‌ఫార్మర్ వ్యవస్థతో మత్తు ముఠాల ఆటకు టీజీఏఎన్‌బీ కృషి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ యూనిట్లలో కలిపి 266 పోలీసు జాగిలాలకు మాదకద్రవ్యాల గుర్తింపు శిక్షణ ఇచ్చింది. వాటి ద్వారా డ్రగ్స్ రవాణాను సమర్థంగా అడ్డుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల వరంగల్ రైల్వేస్టేషన్లో స్నిఫర్ డాగ్‌తో తనిఖీ చేస్తుండగా..అక్కడికి వంద మీటర్ల దూరంలో ఉన్న ఒక ఇంటి మొదటి అంతస్తులో గంజాయి మొక్కలను కుండీలలో పెంచుతున్న విషయాన్ని ఈ స్నిఫర్ డాగ్ గుర్తించిందని చెప్పారు. టీజీఏఎన్‌బీ తీసుకుంటున్న చర్యలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రశంసించినట్టు తెలిపారు. గంజాయి చాక్లెట్లతో స్కూలు విద్యార్థులను, దినసరి కూలీలను టార్గెట్ చేస్తున్న ముఠాలను రాజస్తాన్ వరకు వెళ్లి పట్టుకోవడమే కాకుండా తయారు చేస్తున్న ఫ్యాక్టరీని కూడా అక్కడి అధికారుల సహాయంతో టీజీఏఎన్‌బీ మూయించగలిగింది.

# ప్రాణాలు పోతే జరిగితే గాని పట్టించుకోరా.....?

**రావిర్యాల నుండి హైదరాబాద్ కు వెళ్ళే ప్రధాన రహదారి పై మలుపు**

**ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో ప్రమాదకరమైన మలుపు**

**అదుపుతప్పి ద్విచక్ర వాహనం పై వెళుతున్నా వ్యక్తికి తీవ్ర గాయాలు**

**వేగ నియంత్రణ బోర్డులు వేయాలని వాహనదారుల డిమాండ్**

**నిఘవ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపుకాస్తుంది...**

**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాలలో ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతున్న మున్సిపల్ అధికారులు, మాత్రం నిమ్మకు నేరేత్తినట్టుగా వ్యవహారిస్తున్నారని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు రావిర్యాల నుండి హైదరాబాద్ కు నిత్యం వందల సంఖ్యలో ఉపాధికోసం ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తుంటారు. కానీ రావిర్యాల నుండి 1కిలోమీటర్ దూరంలో ఏ సి సి సిమెంట్ కాంక్రిట్ తయారు చేసే ఫ్యాక్టరీ సమీపంలో ప్రమాదకరమైన రోడ్డు మలుపులుగా వుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. గతంలో గ్రామ ప్రజలు మున్సిపల్ అధికారుల, కాన్సిలార్ల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం రావిర్యాలనుండి హైదరాబాద్ కు ఉపాధి కోసం మెస్రి పని చేయడానికి వెళ్తున్న ఓ యువకుడు ద్విచక్ర వాహనం వెళ్తున్న సమయంలో ఏసీసీ దగ్గరికి రాగానే అదుపుతప్పి వేగంతో గోడకు డికొనడంతో తలకి, ముఖనికి బలమైన గాయాలు తగిలాయి వెంటనే అక్కడ ఉన్న వాళ్ళు ఒకరు108 అంబులెన్సు కు ఫోన్ చేయాగా వెంటనే అందుబాటులో ఉన్న అంబులెన్సు రాగానే గాయలతో ఉన్న వ్యక్తిని



నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పిటల్ కి తరలించారు. కనీసం ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి ప్రమాదాలకు కారణమావుతున్న మలుపుల దగ్గర వేగనియంత్రణ చేయడానికి సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు వేయాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.








## మాల సంఘం ఆధ్వర్యంలో పి వి రావు వర్ధంతి

**మందమరి టౌన్ డిసెంబర్ 22 క్రైమ్ మిర్రర్:** మందమర్రి మాల సంఘం ఆధ్వర్యంలో మాల సంఘం వ్యవస్థాపకులు స్వర్గీయ పివి రావు 19 వర్ధంతినీ మరియు కాకా వెంకటస్వామి పదవ వర్ధంతిని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ మాల మహానాడు మందమర్రి పట్టణ అధ్యక్షులు దాసరి రామన్న ఆధ్వర్యంలో నిర్వహించినారు. అనంతరం వారు ప్రజలకు చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గజ్జల్లి లక్ష్మణ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడం శ్రీనివాస్,సీనియర్ నాయకులు మొయ్య రాంబాబు,పాత వీరస్వామి, పట్టణ అధికార ప్రతినిధి బండ రవి,కోశ అధికారి రౌతు ప్రేమ్. కుమార్, కోడిపెల్లి రాజయ్య ,ఉపాధ్యక్షులు నాగుల నారాయణ,జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య. బండ శ్రీనివాస్,పల్లె మల్లేష్,గంధం పున్నం,మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికే మార్నింగ్ వాక్

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రజలు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి మార్నింగ్ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు ఆదివారం కల్వకుర్తి పుర పరిధిలోని పలు వార్డుల్లో కసిరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ మార్నింగ్ వాక్ లో పాల్గొని ప్రజలను ప్రత్యక్షంగా కలుస్తూ వారితో మాట్లాడుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తమ వద్దకు తిరగొద్దనే ఉద్దేశంతో తాను ప్రజల వద్దకు వస్తున్నానని అన్నారు. అభివృద్ధికి సంబంధించిన సూచనలు, సలహాలు కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. పేదల సంక్షేమం కోసమై కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. త్వరలోనే వృద్దులకు 4 వేల పెన్షన్, మహిళలకు రూ.2500లు మంజూరు చేస్తామన్నారు. అనంతరం రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 1120 మంది పాల్గొన్న 10వ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలను కసిరెడ్డి ప్రారంభించారు. ఎల్లికల్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ, ఆర్అండ్?బీ సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులకు శంకు స్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని శుభం కన్వేషణ్ హాల్ లోని క్రిస్?మస్ విందు కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పలు శుభకార్యాలలో పాల్గొన్న బిజెపి పార్టీ పరికి అసెంబ్లీ ఇన్చార్జి మారుతి కిరణ్ బూనేటి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని పలు శు భకార్యాలలో బిజెపి పార్టీ పరిగి అసెంబ్లీ ఇన్చార్జి మారుతి కిరణ్ బూనేటి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.చన్ గొముల గ్రామంలో బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజు కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలలో, రాపోలు గ్రామంలో బిజెపి పార్టీ కార్యకర్త శ్రీశైలం గారి అన్న కుమార్తె నూతన వస్త్ర అలంకరణ వేడుకలలో అలాగే పరిగి పట్టణంలోని శారద గార్డెన్లో శ్రీమతి మీదిగడ్డ మాధవి శ్రీనివాస్ కుమార్తె కుమారుని పట్టు పంచల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు హరికృష్ణ యాదవ్, బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,జాజుల అనిల్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,పూడూరు బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, బిజెపి పార్టీ పరిగి పట్టణ కోశాధికారి జై.శ్రీరామ్, బిజెపి పార్టీ యువ నాయకులు ఎస్పీ శీను, రామచంద్రయ్య,ప్రకాష్, కేశవులు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు వ్యవస్థాపకులు మాన్య శ్రీ క్రీ.శే.పివి రావు క్రీ.శే.కేంద్ర మాజీ మంత్రి శ్రీ గడ్డం వెంకట స్వామికి నివాళులు అర్పించిన నాయకులు




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాల మహానాడు వ్యవస్థాపకులు మాన్యశ్రీ కీర్తిశేషులు పివి రావు, కేంద్ర మాజీ మంత్రి కీర్తిశేషులు గడ్డం వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు చౌడపూర్ బి వెంకటేష్ ఆధ్వర్యంలో వారికి నివాళులు అర్పించారు. వారి వర్ధంతి సందర్భంగా పరిగి పట్టణంలో బాల సధన్ అనాధ ఆశ్రమలో పిల్లలకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసంకాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి అని అందుకే అయనను పేదల గుడిసేలా వెంకటస్వామి అంటారు. వాళ్ళు చేసిన సేవలను పలువురు నాయకులు గుర్తు చేసుకోవడం జరిగింద.వారి ఆశయాలు ముందుకు తీసుకొని పోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకెపల్లి శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి ఆర్ రాములు, జిల్లా సలహాదారులు కే.అనంత రాములు సార్, జిల్లా సలహాదారులు వసంత్ కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎల్. శ్రీనివాస్,పరిగి పట్టణ అధ్యక్షులు బి.చెందు,పూడూర్ నర్సింలు,బి.శ్రవణ్ కుమార్,బి,రాములు బి.ప్రేమ్ కుమార్,పూల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా క్రీడలలో గోల్డ్ మెడల్స్ సాధించిన కొండకల్ గ్రామ వాసి వరుణ్ గౌడ్

**కొండకల్ గ్రామ పేరును నిలబెట్టిన గౌండ్ల లక్ష్మణ్ కుమారుడు వరుణ్ గౌడ్**

**విద్యార్థులు ఉన్నత చదువుల తో పాటు ఇతర రంగాలలో కూడా ప్రతిభను చాటాలి అంటున్న లక్ష్మణ్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** కొండకల్ గ్రామానికి చెందిన గౌండ్ల లక్ష్మణ్ గౌడ్ కల్పన దంపతుల చిన్న కుమారుడు వరుణ్ గౌడ్, సీఎం కప్ క్రీడలలో డిస్కస్ త్రో మరియు షాట్పుట్ విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించి గ్రామం యొక్క పేరు వెలుగులో నిలిపాడు.జిల్లా స్థాయి క్రీడలలో కూడా వరుణ్ తన ప్రతిభను ప్రదర్శించి, గోల్డ్ మెడల్స్ సాధించాడు.ఈ విజయంపై తల్లిదండ్రులు గౌండ్ల లక్ష్మణ్ గౌడ్ మరియు కల్పన గౌడ్ ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో కూడా ప్రతిభను ప్రదర్శించాలని కోరారు.వరుణ్ గౌడ్ గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంగా గ్రామప్రజలు అతని విజయంపై శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు పరిగి ఎమ్మెల్యే టి రాం మోహన్ రెడ్డి పరిగిలో జరిగే పలు కార్యక్రమాలలో పాల్గొంటారు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా నేడు పరిగి పట్టణంలో జరిగి క్రిస్మస్ వేడుకలలో అలాగే అయ్యప్ప పడిపూజ కార్యక్రమాలలో పరికి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పాల్గొంటారని పిఆర్వో రాజు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3.00 గంటలకు పరిగి పట్టణం లోని విద్యారణ్యపురి దుంకులు గడ్డ లో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొంటారు. అలాగే సాయంత్రం నాలుగు 4.00 నస్కల్ గ్రామంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పాల్గొనగలరని వారు తెలిపారు.



క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

ఎడిటోరియల్

4

సోమవారం

23-12-2024

## ఎడిటోరియల్



# ఇ.వి.ఎం లు కాదు .. అసలు సమస్య తెలుసుకోవాలి

**ఇ.వి.ఎంలపై సుప్రీంకోర్టులో మరో వ్యాజ్యం దాఖలయింది. దీనిపై జనవరి 20వ తేదీతో ప్రారం భమయ్యే వారంలో విచారణ జరగనుంది. న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరుపుతుందని శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ప్రకటించింది. ఇదే తరహా ఉపశమనం కోరుతూ దాఖలైన పిటిషన్‌లను కోర్టు గతంలో తిరస్కరించిన విషయం తెలిసిందే.**

ఎన్నికల్లో తిరిగి బ్యాలెట్ పత్రాలను ప్రవేశపెట్టాలన్న పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్‌లో తిరస్కరించిన సంగతి కూడా తెలిసిందే. మరోవైపు, ఎన్నికల విధానాలు, ఈవీఎంల స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్లలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు ఆరోపిస్తున్నాయి. వాస్తవానికి, ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని తెరమీదకు తెస్తోంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత కూడా అదే జరగుతోంది. ఇ.వి.ఎం గురించి తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. అయితే, ఎన్నికల సమగ్రతకు సంబంధించి ఈవీఎం అంశం ఒక్కటే లేదు. ఇంకా చాలా అంశాలున్నాయని కాంగ్రెస్ తెలుసుకోవాలి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. వీటిపై మాట్లాడాల్సిన అవసరం చాలా ఉంది. వాస్తవానికి ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు ఈ జాబితాలోకి రాదు. కాంగ్రెస్ ఓ తప్పుడు అంశంపై గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని విడగొట్టుకున్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి.ఇ.వి.ఎం లలో అవకతవకల గురించి పదే పదే లేవనెత్తడం ద్వారా ఎన్నికల సమగ్రతకు సంబంధించిన

నిజమైన, తీవ్రమైన అంశాలు వెనక్కి పోతున్నాయి. ప్రతిపక్షాల పోలింగ్ ఏజెంట్లు లేని పోలింగ్ బూత్‌లలో, ఒక పార్టీ ఆధిపత్యమే వున్న చోట ఇ.వి.ఎం లను ఎత్తుకుపోవడానికి గల అవకాశాలనేవి వాటిలో ఒకటి. పోలింగ్ ముగిసే సమయంలో చాలా చోట్ల పెద్ద ఎత్తున ఓటింగ్ శాతం నమోదు కావడంపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఇది సందర్భోచితమైన అంశంగా వుంది. ఈ ధోరణిని ఎన్నికల కమిషన్ సంతృప్తికరమైన రీతిలో వివరించడం లేదు. దీనికి తోడు పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు నమోదు కావడం, తొలగించడమనేది కూడా ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోన్న ధోరణిగా వుంది.

ఎన్నికల కమిషన్ దీన్ని పెద్దగా పట్టించుకోనట్లు కనిపిస్తోంది. ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్న ఢిల్లీలో, ముస్లిం ఓటర్ల పేర్లను ఎంపిక చేసి మరీ తొలగించినట్లు ఆరోపణలున్నాయి. యు.పి

ఉప ఎన్నికల్లో, బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని ఊహించిన ఓటర్లను నిలువరించేందుకు పోలీసులు పక్షపాతంతో వ్యవహరించడం వివాదాస్పదమైంది. ఇక ఎన్నికల షెడ్యూలు అనేది మరో తీవ్రమైన అంశం. ఎన్నికల కమిషన్ దీనిపై పారదర్శకంగా వ్యవహరించడం లేదు. దేశంలో, రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్న దేశం ఇటీవల మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించింది. దీనివల్ల లబ్ది పొందింది బిజెపి మాత్రమే. ఈ అంశాల్లో కొన్ని స్థానికమైనవి, మరికొన్ని బిజెపి, ప్రతిపక్షం మధ్య గల సామర్థ్య అంతరం భారీగా వుండడానికి సంబంధించినవి. మరికొన్ని ఎన్నికల కమిషన్ కోర్టులో వున్నవి. ఎన్నికల సమగ్రతకు సంబంధించిన వాస్తవిక అంశాలపై ప్రతిపక్షం దృష్టి కేంద్రీకరించాల్సిన

అవసరం వుంది. అంతేకానీ ఇ.వి.ఎం లపై భయాలు ఈ వాస్తవిక అంశాలను మరుగుపరిచేవిగా వుండకూడదు.

# కేటీఆర్‌కు చెక్ పెట్టేందుకు హరీశ్‌ను వాడుకుంటున్నారా?

**సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్– హరీశ్‌రావు మధ్య చీలిక తెచ్చే ఆట మొదలు పెట్టారా? హరీశ్ రావుతోనే కేటీఆర్‌కు చెక్ పెట్టే ప్లాన్ వేస్తున్నారా? అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం? హరీశ్‌రావు కోరిక మేరకే ఒఆర్ఆర్ లీజ్ టెండర్ల విచారణ జరిపిస్తున్నారా.? రేవంత్ వాఖ్యల వెనుక వ్యూహం అదేనంటూ పొలిటికల్ సర్కిల్స్‌లో పుకార్లు చక్కర్లు కొడుతోంది.. ఏడాది క్రితం వరకు తిరుగులేని పార్టీగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు అష్టకష్టాలను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం, ఆ తర్వాత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వలసలు.. వరుస ఎదురుదెబ్బలతో గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు కేసులు, విచారణలు కూడా విరుచుకుపడుతున్నాయి.**



గులాబీ బాస్ కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారు. పీకల్లోతు కష్టాల్లో ఉన్న కారు స్టీరింగ్‌ను కేటీఆర్ తన చేతుల్లోకి తీసుకున్నారు. ఇంతలో ఈ–కారు రేస్ కేసు స్పీడ్ బ్రేకర్‌లా అడ్డొచ్చిపడింది. ఈ–కారు రేసును మించిన వేగంతో కేసు దర్యాప్తు మొదలైంది.. కేటీఆర్‌ను ఎ–1 గా చేర్చి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసింది ఏసీబీ. మరోవైపు ఈడీ కూడా రంగంలోకి దిగి వివరాలు ఇవ్వాలంటూ ఏసీబీకి లేఖ పంపించింది. ఈ పరిణామాలు చూస్తుంటే.. ఏ క్షణంలోనైనా కేటీఆర్ అరెస్ట్ కావచ్చనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఓ వైపు ఈ–కారు రేస్ కేసు రైజింగ్‌లో ఉన్న టైమ్‌లో హఠాత్తుగా ఔటర్‌రింగ్ రోడ్డు లీజు టెండర్ల అంశం తెరపైకి రావడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఔటర్ రింగ్ రోడ్డును గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 7వేల కోట్ల రూపాయలకు ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ అంశంపై విచారణ జరిపిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ఇది ఎక్కడికీ దారితీస్తోందోనన్న చర్చ జరుగుతోంది. ఒ.ఆర్.ఆర్ లీజ్ టెండర్లపై విచారణ జరిపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి పదే పదే హరీశ్‌రావు పేరును ప్రస్తావించడమే బిగ్ డిబేట్ పాయింట్‌గా మారింది. హరీశ్‌రావు కోరిక మేరకే ఒ.ఆర్.ఆర్ టెండర్లపై సిట్ విచారణ జరిపిస్తామని నొక్కి మరీ చెప్పడం వెనుక రేవంత రెడ్డి ఆంతర్యమేంటనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.. ఓఆర్ఆర్ లీజుపై అభ్యంతరాలుంటే.. రద్దు చేయండని హరీశ్‌రావు కామెంట్ చేస్తే.. హరీశ్‌రావు కోరిక మేరకు విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చెప్పడంలో ఏదో స్టాటజీ ఉందనే అనుమానాలు బీఆర్ఎస్ కేడర్‌ను వెంటాడుతున్నాయి. సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యల్ని రాజకీయ వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయట. తెలంగాణలో కేసీఆర్ ఉనికి లేకుండా చేస్తామని.. కేసీఆర్‌ను రాజకీయంగా మర్చిపోయేలా చేస్తామని రేవంత్ రెడ్డి చాలాసార్లు అన్నారు. హరీశ్‌రావును వాడుకొనే కేటీఆర్‌కు చెక్ పెడతామని హింట్ కూడా ఇచ్చారు. ఇప్పుడు హరీశ్‌రావు కోరిక మేరకే అని అనడంతో.. అప్పటి రేవంత్ మాటల్ని రివైండ్ చేసుకుంటున్నారట. చెప్పినట్టే.. హరీశ్‌రావును వాడుకొని రేవంత్ తన పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశారనే చర్చ ఊపందుకుంది. బావ–బావమరుదులకు మధ్య మనస్పర్థలు సృష్టించే రాజకీయ చదరంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలు పెట్టారన్న టాక్ వినిపిస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డు లీజ్ టెండర్లు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో జరిగాయి. అప్పుడు కూడా మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. కాబట్టి ఒ.ఆర్.ఆర్ టెండర్ల తీగ లాగితే.. అది మళ్లీ కేటీఆర్‌కే ఉచ్చులా బిగుసుకునేలా చేస్తుందని టాక్.

పాక్ కంటే బంగ్లాలోనే హిందువులపై ఎక్కువ హింస

బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో హిందువులు, మైనారిటీ వర్గాలపై ఇటీవల దాడులు పెరుగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత వీటి సంఖ్య భారీగా చోటు చేసుకుంటున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక ఘటనలకు సంబంధించి ఈ ఒక్క ఏడాదిలోనే 2200 కేసులు నమోదైనట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది. పాకిస్థాన్ లోనూ ఈ ఏడాది 112 కేసులు రికార్డయ్యాయని రాజ్యసభకు సమాచారం ఇచ్చింది. 'హింసాత్మక ఘటనలను భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. వీటిపై మన ఆందోళనను బంగ్లా ప్రభుత్వానికి వ్యక్తం చేశాం. హిందువులు, ఇతర మైనారిటీలకు భద్రత కల్పించేందుకు బంగ్లాదేశ్ అవసరమైన చర్యలన్నీ తీసుకుంటుందని ఆశిస్తున్నాం' అని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. దౌత్యమార్గాల ద్వారా ఆయా ప్రభుత్వాలతో తమ ఆందోళన తెలియజేశామని.. ఇటీవల బంగ్లాలో పర్యటించిన విదేశాంగ కార్యదర్శి కూడా ఇదే విషయాన్ని ఉద్ఘాటించారని పేర్కొంది. అటు మతపరమైన హింస, మైనారిటీ వర్గాలపై దాడులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌కు కూడా విజ్ఞప్తి చేసినట్లు భారత విదేశాంగ వెల్లడించింది. అక్కడి మైనారిటీలపై జరుగుతున్న దారుణాల గురించి అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ తీరును ఎండగడుతూనే ఉన్నామని తెలిపింది. విదేశాంగ నివేదిక ప్రకారం.. హిందువులపై హింసాత్మక ఘటనలకు సంబంధించి బంగ్లాదేశ్‌లో 2022లో 47, 2023లో 302కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ 8నాటికి ఏకంగా 2200 కేసులు రికార్డయ్యాయి. పాకిస్థాన్‌లో

2022లో 241 కేసులు, 2023లో 103, 2024లో 112 ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు దేశాలు మినహా మరే పొరుగు దేశంలో హిందువులపై హింసాత్మక దాడులు నమోదు కాలేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు భారత్‌లోని కొన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకోవాలంటూ బంగ్లాదేశ్‌లో కొందరు చేస్తున్న వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. బహిరంగ వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేసింది. పొరుగుదేశ ప్రజలు, అక్కడి తాత్కాలిక ప్రభుత్వంతో సంబంధాలను పెంపొందించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ.. బంగ్లా వైపు నుంచి ఈ తరహా చర్యలు నిరాశ కలిగిస్తున్నాయని విదేశాంగశాఖ పేర్కొంది.

# టెక్నాలజీ బంధాలను దూరం చేస్తోందా?

**టెక్నాలజీ బంధాలను బలోపేతం చేస్తోందా, మనుషులను దూరం చేస్తోందా అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఆధునిక టెక్నాలజీ ప్రపంచాన్ని అరచేతిలో పెట్టేస్తోంది. కానీ, మన చిన్న ప్రపంచాన్ని మాత్రం కొన్ని మైళ్ల దూరానికి తీసుకుపోతోంది. మునపటి తరానికి ప్రస్తుత తరానికి ఆలోచనలు, ఆచరణలో చాలా తేడా వుంది. దీనికి ప్రధాన కారణం టెక్నాలజీ అని చెప్పవచ్చు. తరానికి తరానికి మధ్య ఈ తేడా ఉండటం సహజమే కానీ. కానీ ఈ సహస్రాబ్ది జనరేషన్ స్పీడ్ మామూలుగా లేదు. పాతిక, ముప్పయ్ ఏళ్ల క్రితం మొబైల్ ఫోన్లు లేవు, స్కూలు, కాలేజీ నుంచి ఇంటికి వచ్చి అమ్మా నాన్నలతోనే గడిపేవారు. ఇప్పటిలా ఇంట్లో వేర్వేరు గదులు లేవు. హాల్‌లోనే చదువులు ఉండేవి.**



పిల్లలు రహస్యంగా ఏ పని చేయాలన్నా కష్టంగానే ఉండేది. తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దవాళ్లు ఓ కంట కనిపెట్టేవారు. పిల్లలు తల్లిదండ్రుల మాటకు చాలా విలువ ఇచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు, 13, 14 ఏళ్లకే పిల్లల చేతికి మొబైల్ ఫోన్ వస్తోంది. స్కూలులో పాఠాలు నేర్చుకోవడానికి, రీసెర్చ్‌కి మొబైల్ ఫోన్ లేకపోతే ఎలా అని అడగడంతో, తోటి పిల్లల దగ్గర ఎక్కడ తక్కువైపోతారో, చదువులో ఎక్కడ వెనకబడిపోతారో అనే భయంతో తల్లిదండ్రులు పిల్లల చేతిలో స్మార్ట్ ఫోన్ పెట్టక తప్పట్లేదు. మొబైల్ చేతిలోకొచ్చాక వాళ్ల స్నేహాలు ఎవరితో ఎలా ఉంటున్నాయో అంచనా వేయలేరు.

సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, ఆడపిల్లలను మోసం చేయడం, అపరిచితులతో స్నేహాలు, డేటింగ్ ఇవన్నీ మొబైల్ ఫోన్ల వల్ల పెరుగుతున్నాయి.

టెక్నాలజీ చేతుల్లోకి రాగానే, ప్రపంచం చేతుల్లోకి వచ్చేసింది. గత తరంలో పిల్లలు తమకు తెలియని విషయాల గురించి పెద్దవాళ్లను ప్రశ్నలు అడిగేవారు. ఇప్పుడు గూగుల్ తల్లిని అడుగుతున్నారు. ఫోన్లు, టీవీలు పిల్లలకు ఫ్రెండ్స్‌గా మారిపోయాయి. ఇంటికి చుట్టాలు, స్నేహితులు వస్తే, వాళ్లతో గడపడానికి, కనీసం ఐదు నిమిషాలు పలకరించేందుకు కూడా ఈ తరం పిల్లలకు ఓపిక ఉండటం లేదు. అవతలి వ్యక్తులు మాట్లాడుతుంటే, వీళ్లు ఫోన్లు చూసుకుంటూ, ఇంటికొచ్చిన వారి పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది పేరెంట్స్ పెంపకం తప్పో, టెక్నాలజీ తప్పో అర్థం కాని పరిస్థితి.

ఇక, ఇంట్లో అందరూ కలిసి భోజనం చేసే సంస్కృతి ఎప్పుడో పోయింది. దీంతో, కుటుంబ సభ్యుల మధ్య మాటలే కరువయ్యాయి. డబ్బులు కావాలంటే మాత్రం ప్రేమగా ఓ ఐదు నిమిషాలు మాట్లాడతారు. ప్రతి బంధాన్నీ ఓ డీల్‌లా చూడటం అలవాటైపోయింది. మానవ సంబంధాలు యాంత్రికంగా మారిపోయాయి. అసాధారణ ప్రవర్తనను ఈ జనరేషన్ సాధారణం చేశారు. ఐతే, ఈ తరం వారు దీర్ఘ కాలంలో ఒత్తిడికి, అసహనానికి లోనయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. క్షణకాలపు ఆకర్షణలో ఏర్పడే పరిచయాలకు శాశ్వతత్వం ఉండదు. ఆన్‌లైన్ చాట్‌లు, కొన్ని రోజులు గడిపిన తర్వాత గొడవలు సాధారణం అయ్యాయి.

సైబర్ సైకాలజీ, బిహేవియర్ అండ్ సోషల్ నెట్ వర్కింగ్‌లో ప్రచురితమైన ఒక

అధ్యయనంలో ఆన్‌లైన్‌లో కలిసిన జంటల సంబంధాలు ఆఫ్‌లైన్‌లో కలిసిన వారి కంటే భిన్నంగా ఎలా ఉంటాయనే అంశాలను పరిశీలించింది.ఈ అధ్యయనంలో ఆన్‌లైన్ డేటింగ్‌లో ఏర్పడే సంబంధాలు విఫలమవుతాయని, బలహీనంగా ఉంటాయని చెప్పడం తప్పు అని అధ్యయనకారులు పేర్కొన్నారు. నేటి యువత సంబంధాలను ఏర్పరచుకోవడంలో, నిర్వహించడంలో టెక్నాలజీ కీలకమైన మార్పులు తీసుకువచ్చింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,

ఎక్స్ లాంటి సోషల్ మీడియా ఎ÷–లాట్ ఫారాలు వాట్సాప్, సిగ్నల్ లాంటి మెసేజింగ్ అప్లికేషన్లు తక్షణ కనెక్టివిటీని అందిస్తున్నాయి. దూరంతో సంబంధం లేకుండా సులువుగా కమ్యూనికేట్ చేయడానికి, కొత్త స్నేహాలను ఏర్పరచుకోవడానికి సహాయపడుతున్నాయి.మరోవైపు ఈ కనెక్టివిటీని అధికంగా ఉపయోగించడం నిజమైన బంధాలకు ఆటంకంగా మారవచ్చు. ఒంటరితనం, అసంతృప్తికి కారణం కావచ్చు. మితిమీరిన స్క్రీన్ టైం వంటి అంశాలు ముఖాముఖి సంబంధాలను తగ్గిస్తాయి. దీనివల్ల సోషల్ స్కిల్స్, ఎమోషనల్ స్కిల్స్ మందగించవచ్చు. కాబట్టి, టెక్నాలజీని బ్యాలెన్స్‌గా వాడుకోవాలని యువత గుర్తించాలని అంటున్నారు సైకాలజిస్టులు.

# ఫెన్సింగ్ క్రీడాకారుడు పార్థసారథికి చేయూత..

## విద్యా వైద్యానికి,నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా కెఎస్ఆర్ ట్రస్టు

## క్రీడలకు చేయూత అందించిన మానవతా మూర్తి కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన ప్రజా గొంతుక రిపోర్టర్ ఘంటసాల పెంటయ్య కుమారుడు పార్థసారథి హైదరాబాద్ లోని హకీంపేట్ క్రీడా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు.గత నెల జమ్ము కాశ్మీరులో జరిగిన 68వ నేషనల్ ఫెన్సింగ్ క్రీడలలో 11 రాష్ట్రాలపై విజయం సాధించి ఫైనల్ మ్యాచ్ లో పంజాబ్ పై గోల్డ్ మెడల్ సాధించి తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం జరిగింది.ఈ విజయంతో ఈనెల డిసెంబర్ 29న కేరళ రాష్ట్రంలో జరగబోయే నేషనల్ ఫెన్సింగ్ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్ర తరపున ఎన్నిక కావడం జరిగింది. క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి మానవతా దృక్పథంతో కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి పార్థసారథి ప్రయాణ ఖర్చుల నిమిత్తము చేయూత అందించినారు.విద్యా వైద్యానికి ఎల్లప్పుడు కేఎస్ఆర్ ట్రస్టు నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని క్రీడాకారునికి చేయూతనందించారు.విద్య,వైద్యం ఉపాధి రంగాలకు చేయూతనందించి





ఎల్లలు లేని సేవా దృక్పథంతో మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి క్రీడాకారుడు పార్థసారథికి కేరళ వెళ్ళడానికి అండగా ఉంటానని భరోసా కల్పించడం వలన వారి తల్లిదండ్రులు ఘంటసాల పెంటయ్య,పద్మ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బీటీ రోడ్డు గురించి షాద్నగర్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన నాయకులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆయన క్యాంప్ ఆఫీసులో కలిసి షాద్నగర్ నియోజకవర్గం పెద్దయులకు చర్ల నుండి పరిగి నియోజకవర్గం మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. రోడ్డు బాగాలేక బస్సు రాకపోకలు నిలిచిపోయాయని వారు ఎమ్మెల్యేకు వివరించారు. షాద్నగర్ బ్లాక్ అద్యక్షులు పి జగదీశ్వర్, చౌదర్ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు, షాద్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కేశంపేట్ మండల అధ్యక్షులు గూడ వీరేశం, వికారాబాద్ జిల్లా డిసిసి కార్యదర్శి దేశ్ముఖ్ చంద్ర భూపాల్ రావు, గారి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పు శివకుమార్,వేముల రాములు, పడెగల. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# జియో సరికొత్త ప్లాన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో..ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి సరికొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే టారిఫ్ చార్జీలు పెంచి వినియోగదారులకు షాకిచ్చిన జియో..ఈసారి మాత్రం చౌకైన ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. 98 రోజుల కాలపరిమితితో రూ.999 ప్లాన్‌ను తెచ్చింది. ఈ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ కాల్స్‌తోపాటు రోజుకు 2 జీబీ డాటా చొప్పున 196 జీబీల డాటాను పొందవచ్చును. ఈ డాటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ స్పీడ్ 64 కేబీపీఎస్‌కి పడిపోనున్నది. ప్రస్తుతం సంస్థకు 49 కోట్ల మంది మొబైల్ కస్టమర్లు ఉన్నారు.

# డాలర్=రూ.85.13

**ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి మారకం విలువ**

**ఒక్కరోజే 19 పైసలు దిగజారిన దేశీయ కరెన్సీ**

**గడిచిన 3 రోజుల్లో 33 పైసలు పతనం**

**మారిన ఫెడ్ రిజర్వ్ ద్రవ్య వైఖరితో డాలర్ ర్యాలీ**

**భారతీయ దిగుమతులపై పెరగనున్న భారం**

**ఆర్థిక వ్యవస్థకూ తప్పని ఇబ్బందులు**



ఒక్క డాలర్‌కు బదులుగా 85.13 రూపాయలు ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా కరెన్సీ ముందు ఏమాత్రం నిలదొక్కుకోలేక నీరసించిపోతున్న భారతీయ కరెన్సీ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థకే ప్రమాదం ముంచుకొస్తున్నదిప్పుడు.

ముంబై, డిసెంబర్ 19: డాలర్ ధాటికి రూపాయి కుప్పకూలింది. గురువారం కీలకమైన 85 మార్కు దిగువకు పడిపోయింది. చారిత్రక కనిష్ఠ స్థాయిని తాకుతూ తొలిసారి 85.13 వద్దకు మారకపు విలువ చేరింది. ఈ ఒక్కరోజే డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ ఏకంగా 19 పైసలు క్షీణించడం గమనార్హం. దీంతో ఈ వారం మొత్తంగా మూడు రోజుల్లో 33 పైసలు నష్టపోయినైట్టెంది. సోమవారం 11 పైసలు కోల్పోయిన విషయం తెలిసిందే. కాగా, ఉదయమే ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్సేంజ్ వద్ద రూపాయి 85.14 వద్ద మొదలైంది. చివరకు కాస్త కోలుకుని 85.13 వద్ద ముగిసింది.

## డాలర్ ర్యాలీ

అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ బుధవారం నిర్వహించిన ద్రవ్యసమీక్షలో పావు శాతం వడ్డీరేట్లను తగ్గించింది. అయితే ఈ సందర్భంగా వచ్చే ఏడాది రెండుసార్లు మాత్రమే వడ్డీరేట్ల తగ్గింపులుండొచ్చని ప్రకటించింది. గతంలో నాలుగుసార్లు తగ్గిస్తామని చెప్పగా.. దాన్నిప్పుడు సగానికి కుదించేసింది. దీంతో ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరికి వెళ్తుందన్న సంకేతాలు మార్కెట్‌కు స్పష్టంగా వెళ్లాయి. ఫలితంగా డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఇది భారతీయ రూపీపై సహజంగానే ప్రభావం చూపిందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు.

డాలర్ ముందు అంతకంతకూ బలహీనపడుతున్న రూపాయి.. భారత ఆర్థిక వ్యవస్థను గట్టిగానే దెబ్బతీస్తున్నది. ఇప్పటికే మునుపెన్నడూ లేనివిధంగా గత రెండు నెలలుగా క్షీణిస్తూపోతున్న రూపీ.. తాజాగా 85 మార్కును దాటేసింది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే మరింతగా నష్టపోవచ్చన్న అంచనాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే భారత్‌కు విదేశాల నుంచి వచ్చే దిగుమతులు ఇంకా ఖరీదెక్కడం ఖాయమే. దీనివల్ల ద్రవ్యోల్బణం మరింత విజృంభించగలదు. ఫలితంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను ఇప్పటికే ఉన్న గరిష్ఠ స్థాయిల్లోనో లేక ఇంకా ఎక్కువకో చేర్చడానికి వీలున్నది. దాదాపు రెండేండ్లుగా రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ ఉంచుతున్న సంగతి విదితమే. దీంతో ఇదే స్థాయిలోనో లేక పెరిగితే గనుక కీలక రంగాల్లో వృద్ధిరేటు దారుణంగా పడిపోవచ్చన్న ఆందోళనలు వ్యాపార, పారిశ్రామిక రంగాల నుంచి వ్యక్తమవుతున్నాయి. సామాన్యులు, ఇతర రుణగ్రహీతలపై ఈఎంఐల భారం కూడా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని బ్యాంకింగ్ వర్గాలూ హెచ్చరిస్తున్నాయి.



# పెద్ద మొత్తంలో డబ్బు విత్‌డ్రా చేయాలంటే..?

బ్యాంకు సేవింగ్స్ ఖాతాలో డబ్బు విత్‌డ్రా చేయాలంటే ఏం చేస్తారు.. 'సింపుల్..ఏటీఎం ద్వారా కావాల్సిన నగదును డ్రా చేస్తాం' అంటారు కదూ. ఒకవేళ మీ ఖాతాలో రూ.5 లక్షలు ఉన్నాయనుకోండి దాన్ని విత్‌డ్రా చేయాలన్నా ఏటీఎం ద్వారానే చేస్తారా..? ఏటీఎం, చెక్‌బుక్, డీడీ ఇలా ప్రతిదానికి సంబంధించి ప్రభుత్వం కొన్ని పరిమితులు విధించింది. ఒకవేళ పెద్దమొత్తంలో డబ్బు విత్‌డ్రా చేయాలంటే ఎన్ని విధానాలు ఉన్నాయో తెలుసుకుందాం.ఏటీఎం ద్వారా నగదు విత్‌డ్రా చేయాలంటే మీ కార్డును అనుసరించి రోజుకు రూ.40,000 నుంచి గరిష్ఠంగా రూ.ఒక లక్ష వరకు మాత్రమే సాధ్యం అవుతుంది. కొన్ని ప్రముఖ బ్యాంకుల కార్డులకు సంబంధించి విత్‌డ్రా పరిమితులు కింది విధంగా ఉన్నాయి.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

క్లాసిక్, మాస్ట్రో డెబిట్ కార్డులు: రోజుకు రూ.40,000.

గ్లోబల్ ఇంటర్నేషనల్ డెబిట్ కార్డు: రోజుకు రూ.40,000.

ప్లాటినం ఇంటర్నేషనల్ డెబిట్ కార్డు: రోజుకు రూ.1,00,000.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

ఇంటర్నేషనల్, ఉమెన్స్ అడ్వాంటేజ్, ఎన్‌ఆర్వో డెబిట్ కార్డులు: రోజుకు రూ.25,000

టైటానియం రాయల్ డెబిట్ కార్డు: రోజుకు రూ.75,000

ప్లాటినం, ఇంపీరియా ప్లాటినం చిప్ డెబిట్ కార్డులు: రోజుకు రూ.1,00,000.

ఐసీఐసీఐ బ్యాంక్

క్లాసిక్ డెబిట్ కార్డు: రోజుకు రూ.40,000

గోల్డ్ డెబిట్ కార్డు: రోజుకు రూ.50,000

ప్లాటినం డెబిట్ కార్డు: రోజుకు రూ.1,00,000

యాక్సిస్ బ్యాంక్

క్లాసిక్ డెబిట్ కార్డు: రోజుకు రూ.40,000

ప్లాటినం డెబిట్ కార్డు: రోజుకు రూ.1,00,000

# బంగారం' లాంటి అవకాశం..


సేఫ్ అసెట్‌గా భావించే బంగారం పెట్టుబడులను ఇటీవల కాలంలో ఈక్విటీల్లోకి మళ్లిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు భారీగా తగ్గుతున్న నేపథ్యంలో కొన్ని స్టాక్‌లు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. దాంతో చాలా మంది బంగారంలోని పెట్టుబడులను ఈక్వీటీలకు మళ్లిస్తున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే శుక్రవారం బంగారం ధర తగ్గిపోయింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.70,400 (22 క్యారెట్స్), రూ.76,800 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. గురువారం ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ.300, రూ.330 తగ్గింది.చెన్నైలో శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.300, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.330 తగ్గింది. దీంతో గోల్డ్ రేటు రూ.70,400 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.76,800 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది.

దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే తగ్గింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.300 తగ్గి రూ.70,550కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.330 దిగజారి రూ.76,950 వద్దకు చేరింది.

**సిల్వర్ ధరలు**

బంగారం ధరలు తగ్గడంతో పాటు వెండి ధర కూడా ఈ రోజు భారీగానే పడిపోయింది. గురువారంతో పోలిస్తే కేజీ వెండి రేటు రూ.1,000 తగ్గి రూ.98,000కు చేరింది.






# వాట్సప్‌లో చాట్‌జీపీటీ.. అందుకు ఏం చేయాలంటే..

ఓపెన్‌ఏఐ ఆధ్వర్యంలోని జనరేటివ్‌ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీ ఇకపై వాట్సప్‌లోనూ దర్శనమివ్వనుంది. వాట్సప్‌లోనూ చాట్‌జీపీటీ సేవలు వినియోగించుకోవచ్చని ఓపెన్‌ఏఐ తెలిపింది. వినియోగదారులకు ప్రత్యేకంగా ఇతర యాప్‌తో పనిలేకుండా వాట్సప్‌లోనే నేరుగా ఈ సేవలు వాడుకోవచ్చని కంపెనీ పేర్కొంది.ఈ సేవలు వినియోగించుకోవాలంటే o18002428478 నంబర్‌తో వాట్సప్‌లో చాట్ చేయాల్సి ఉంటుంది. ఈ నంబర్ ద్వారా వాట్సప్‌లో అడిగిన ప్రశ్నలకు చాట్‌జీపీటీ సమాధానాలు ఇస్తుంది. ఈ చాట్‌బాట్ టెక్ట్స్ రూపంలో అందించే సేవలు ప్రపంచవ్యాప్తంగా వినియోగించుకోవచ్చు. అయితే వాయిస్ ఇంటరాక్షన్స్ మాత్రం ప్రస్తుతం యూఎస్, కెనడా దేశాల్లోనే అందుబాటులో ఉన్నట్లు కంపెనీ తెలిపింది. త్వరలో ఇతర దేశాలకు ఈ సర్వీసును విస్తరిస్తామని పేర్కొంది.




# అమరన్‌కు అవార్డుల పంట..

ఉత్తమ నటుడిగా విజయ్‌సేతుపతి

కోలీవుడ్ నుంచి తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్‌డమ్ సంపాదించుకున్న వారిలో లీడింగ్‌లో ఉంటారు విజయ్ సేతుపతి, సాయిపల్లవి. సినిమా సినిమాకు తమ పర్‌ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేయడం ఈ స్టార్ యాక్టర్ల స్పెషాలిటీ. తాజాగా ఇద్దరు ఉత్తమ నటులుగా అవార్డులు అందుకుని వార్తల్లో నిలిచారు. 22వ చెన్నై ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ డిసెంబర్ 19న ముగిసింది. ఈవెంట్‌లో వివిధ కేటిగిరీల్లో అవార్డులను ప్రదానం చేశారు. సాయిపల్లవి ఇటీవలే అమరన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ చిత్రానికి ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. ఈ మూవీ ఉత్తమ చిత్రం, ఉత్తమ సినిమాటోగ్రఫీ విభాగాల్లో అవార్డులు అందుకుంది. మరోవైపు విజయ్ సేతుపతి మహారాజ చిత్రానికి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు. వీరితోపాటు పలు సినిమాలకు వివిధ విభాగాల్లో అవార్డులు దక్కాయి.

అవార్డ్ విజేతలు..

అమరన్ :

ఉత్తమ ఎడిటర్: ఫిలోమిన్ రాజ్

ఉత్తమ సంగీత దర్శకుడు: జీవీ ప్రకాశ్ కుమార్

మహారాజ :

ఉత్తమ నటుడు: విజయ్ సేతుపతి

ఉత్తమ రచయిత: నిథిలన్ స్వామి నాథన్

ఉత్తమ సహాయ నటి: దుషారా విజయన్ (వెట్టైయాన్)

ఉత్తమ దర్శకుడు (స్పెషల్ జ్యూరీ అవార్డ్) : పా రంజిత్ (తంగలాన్)

ఫేవరేట్ యాక్టర్ అవార్డ్ : అరవింద్ స్వామి



# ఇవెంట్‌లో సందడి చేసిన అభిషేక్.. ఐశ్వర్య

బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీ కపుల్స్‌లో టాప్‌లో ఉంటారు అభిషేక్ బచ్చన్–ఐశ్వర్యారాయ్. సిల్వర్ స్క్రీన్‌పై పలు సినిమాల్లో మెరిసిన ఈ ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారని తెలిసిందే. వీరి కూతురు ఆరాధ్య. అయితే ఐష్–అభిషేక్ విడిపోతున్నారంటూ సోషల్ మీడియాలో కొన్నాళ్లుగా పుకార్లు షికారు చేస్తున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవల జరిగిన అనంత్ అంబానీ వెడ్డింగ్ ఈవెంట్‌కు ఐశ్వర్యారాయ్ తన కూతురుతో కలిసి సింగిల్‌గా హాజరవడంతో.. ఐష్ అత్తవారింట్లో మనస్పర్థలు రావడం కారణంగా తన భర్త అభిషేక్ బచ్చన్ ఇంటి నుంచి బయటకు వచ్చి విడిగా ఉంటోందంటూ వార్తలు హల్ చల్ చేశాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభిషేక్ బచ్చన్ ఓ ఇంటర్వ్యూలో తన వెడ్డింగ్ రింగ్‌ను చూపిస్తూ.. క్షమించండి.. నేనిప్పటికీ పెళ్లి చేసుకునే ఉన్నా.. అంటూ రిప్లై ఇచ్చి విడాకుల రూమర్లకు చెక్ పెట్టేశాడు. అయితే ఆరాధ్య ముంబై ధీరూభాయ్ అంబానీ స్కూల్‌లో చదువుతుండగా.. తాజాగా ఈ స్కూల్ వార్షికోత్సవంలో బీటౌన్ సెలబ్రిటీలు సందడి చేశారు. ఈ గ్యాంగ్‌లో అభిషేక్ బచ్చన్–ఐశ్వర్యారాయ్ కలిసి కనిపించారు. ఈ స్టార్ కపుల్ హాయిగా నవ్వుతూ కనిపించారు. అమితాబ్ బచ్చన్ కూడా ఈవెంట్‌లో సందడి చేశారు. మొత్తానికి ఐష్–అభిషేక్ కలిసి కనిపించి తమపై వస్తున్న పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని వైవాహిక జీవితాన్ని సాఫీగా కొనసాగిస్తున్నారని తాజా ఫోటోలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.

# పుష్ప-2కు ఆ రెండు సినిమాలే టార్గెట్

## ఇప్పటి వరకు రూ.1508 కోట్ల గ్రాస్ దాటిన పుష్ప-2

భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్తిండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్ఆర్ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది. పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.






# సూపర్ స్టైలిష్‌గా సోహైల్‌ఖాన్

## ఎన్‌కెఆర్ 21లో పాత్ర ఏంటోమరీ..?


బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే 21 అనౌన్స్ మెంట్ పోస్టర్ లాంచ్ చేశారని తెలిసిందే. ఇందులో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలు చూడొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్‌ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా మేకర్స్ సోహైల్‌ఖాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంతో సోహైల్ ఖాన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీలో సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం మేకర్స్ ఏకంగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రామ్‌తోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందట.



# ప్రైవేసీ ఇవ్వండి : విజయ్‌దేవరకొండ

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ గురించి ఎప్పుడు ఎదో ఒక వార్త ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ప్రస్తుతం విజయ్ డేటింగ్ లైఫ్ గురించి అనేక వార్తలు ప్రచారమవుతున్న నేపథ్యంలో ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చాడు. తన పర్సనల్ విషయాలు గురించి వెల్లడించేందుకు సరైన టైమ్ చూసుకొనే వాస్తవాలు మాట్లాడుతా అన్నారు. ఇంకా ఏం చెప్పారంటే.. రీసెంట్‌గా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... "నేను ప్రజల ముందున్న వ్యక్తినే. నాకు సంబంధించిన విషయాలు అందరికి తెలుసుకోవాలనే ఆసక్తి సహజమే. కానీ, నా జీవితంలో ఓ ప్రత్యేక సమయం వచ్చినప్పుడు మాత్రమే వాటిని పంచుకుంటాను పబ్లిక్ ఫిగర్‌గా ఉండటం వల్ల చాలా వార్తలు వస్తాయి. వాటిని నేను సాధారణంగానే స్వీకరిస్తాను. అవి నా దృష్టిలో కేవలం వార్తలుగానే ఉంటాయి. అపారమైన ప్రేమ ఉంటే, దాని వెంట బాధ కూడా తప్పదు. ప్రేమించడం అంటే బాధను కూడా పంచుకోవడం. తగిన సందర్భంలో, సరైన కారణంతోనే విషయాలను పంచుకుంటా" అని ఆయన క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం విజయ్.. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి, రవి కిరణ్ కోలా, రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ మూడు సినిమాలు చేయనున్నాడు. ఇక 14 కథ విషయానికొస్తే.. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కనుంది. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. బీటలు వారిన పంట పొలాల్లో రాతిపై చెక్కిన వీరుడి విగ్రహం ఉంది. దాని మీద 'ది లెజెండ్ ఆఫ్ ది కర్స్డ్ ల్యాండ్' అని రాసి ఉంది. ఆయన జీవిత కాలం 1854 నుంచి 1878గా పేర్కొన్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు.

# 'ముఫాసా' ది లయన్ కింగ్' సరికొత్త రికార్డు



సోషల్ మీడియా ట్రెండ్స్‌లో మహేష్ బాబు ఫ్యాన్స్ అందరి హీరోల అభిమానుల కంటే ముందుంటారు. అలాగే టికెట్స్ బుకింగ్స్, కలెక్షన్స్ విషయంలోను కొత్త హిస్టరీలను ఎప్పటికప్పుడు కొత్తగా సృష్టిస్తూనే ఉంటారు. ప్రస్తుతం మహేష్ సినిమా ఏది రిలీజ్ లేకపోయినప్పటికీ బాబు ఫ్యాన్స్ సరికొత్త రికార్డ్ సృష్టించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కించిన 'ముఫాసా' ది లయన్ కింగ్' నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. ఇంగ్లీష్ వెర్షన్ కి ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులువాయిస్ అందించగా హిందీలో షారుఖ్ ఖాన్ తన గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో మహేష్ బాబు, సత్యదేవ్, బ్రహ్మానందం, అలీ తదితరులు వాయిస్ అందించిన విషయం తెలిసిందే. అయితే హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్ లో ఈ మూవీ ఉదయం 8 గంటల షో హౌస్ ఫుల్ అయ్యింది. అయితే ఈ సినిమాకి ఇండియాలోని అన్ని థియేటర్ల కన్న ముందే ఫుల్ కావడం విశేషం. ఇది కంప్లీట్‌గా మహేష్ బాబు ఫ్యాన్స్ డామినేషన్. కేవలం వాయిస్‌కే కటౌట్లు పెట్టి, హౌస్ ఫుల్స్‌తో రికార్డులు నెలకొల్పతున్న మ్యాడ్‌నెస్ ఆయన అభిమానులకు మాత్రమే సొంతం. మరోవైపు మహేష్, రాజమౌళి సినిమా జనవరి ద్వితీయార్థంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి షూటింగ్ మొదలుపెడతారు. ఇప్పటికే ఏర్పాటు జరుగుతున్నాయి. అయితే రాజమౌళి స్క్రిప్ట్ విషయంలో ఇంకాస్త సమయం తీసుకోబోతున్నారని, ఏప్రిల్ వరకూ షూటింగ్ మొదలు కాదని అనుకున్నారు. అయితే జనవరిలోనే ఈ సినిమా ప్రారంభానికి శ్రీకారం చుట్టడం అభిమానులకు కాస్త ఆశ్చర్యంగా ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.